

# ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

4

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 22, ఫిబ్రవరి 2025

పేజీలు: 04

# కేసీఆర్‌ని తిడితే గొప్పోళ్లు కాలేరు

- థర్డ్ క్లాస్ మాటలు ఆపి విషయ పరిజ్ఞానంతో మాట్లాడండి
- గత అభివృద్ధికి మించి పనులు చేస్తే గొప్పోళ్ళుగా ప్రజలు భావిస్తారు
- కెసిఆర్‌ను, నన్ను తిడితే లేకి నాయల్లుగా ప్రజలు భావిస్తారు
- ఏపీ జలదోపిడిని అడ్డుకునే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:

గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిలో కేసీఆర్ అడుగడుగునా ప్రజలకు కనిపిస్తాడని, కెసిఆర్‌కు మించిన అభివృద్ధి చేస్తేనే ప్రజలు కాంగ్రెస్ ను గుర్తిస్తారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి శివారులో గల బిఆర్ఎస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిత్యం కెసిఆర్, హరీష్ రావు, నాపై శాపనార్థాలు పెడితేనో, తిడితేనో, బదనాం చేస్తేనో, మాట్లాడిందే మాట్లాడితేనో అవతలివారు తగ్గిపోరు.. మీరు గొప్పోళ్ళు కాలేరని అన్నారు. అభివృద్ధికి మించి వచ్చిన అవకాశంతో పనులు చేస్తే గొప్పోలుగా నిలిచిపోతారని అలా కాకుండా నిత్యం థర్డ్ క్లాస్ మాటలతో విషయ పరిజ్ఞానం లేకుండా మమ్మల్ని తిడితే ప్రజలు లేకినాయల్లుగా భావిస్తారని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ లో కృష్ణానది నుండి ఇప్పటికే 660 టీఎంసీలు ఆ ప్రభుత్వం జలదోపిడికి పాల్పడిందని ఇప్పుడు శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ప్రతి నిత్యం పదివేల క్యూసెక్కుల నీటిని

మిగతా 2లో..



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో
# పాతిక మందికి ఉపాధి

- వెంట నడిచే వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



2 లో..

## బయ్యారం మెయిన్ రోడ్డు వద్ద
# ధాన్యం ట్రాక్టర్ ఫల్టీ

- డ్రైవర్‌కి తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం





2వ పేజీలో..

# కెసిఆర్‌ను తిడితే గొప్పోళ్ళు కాలేరు



(మొదటిపేజీ తరువాయి..)

తరలించుకుపోతూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క తెలంగాణలో పంటలు ఎండుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ జలదోపిడిని నిలువరించే సత్తా రేవంత్ రెడ్డికి లేకుండా పోయిందని విమర్శించారు. నీటి దోపిడీ చేస్తున్న చంద్రబాబు నాయుడు నోరు ఎత్తి బాహటంగా మాట్లాడుతున్నాడని సముద్రంలో కలిసే నీటిని తరలిస్తే తప్పేమిటని ప్రశ్నిస్తుండడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తూ మిన్నకుండి పోతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న చివరలో మూడు ఎకరాల లోపు 65 లక్షల 30 వేల ఎకరాల భూమి గుర్తిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 58 లక్షల ఎకరాలు చూయించి సుమారు తొమ్మిదిన్నర లక్షల ఎకరాలను మాయం చేసిందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 34 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పక్కన పెట్టిందో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, బొలెమోని లక్ష్మయ్య, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం ట్రాక్టర్ ఫల్టీ

**మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:**

మండలంలోని ఇల్లందు ప్రధాన రహదారిపై, పాఖాలేరు బ్రిడ్జి సమీపంలో శుక్రవారం బయ్యారం నుండి మహబూబాబాద్ ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఇంజన్ టైరు పేలిపోవడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు, ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ నవీన్ కు తీవ్ర గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్తానికుల సమాచారంతో 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. బయ్యారం మండలం అల్లిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ప్రమాదానికి గల ఇతర కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# అపోలో టోటాల్ హెల్త్ తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మన్ననూర్ ఫ్రెండ్స్ సి.సి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఫిబ్రవరి 21:**

అపోలో టోటాల్ హెల్త్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మన్ననూర్ ఫ్రెండ్స్ సి.సి, ద్వితీయ బహుమతి అచ్చంపేట ప్రేమ్ సి.సి, తృతీయ బహుమతి పంచాయతి రాజ్ అచ్చంపేట వారు గెలుపొందడం జరిగింది. బహుమతులను అపోలో టొటాల్ హెల్త్ డాక్టర్ రాజశేఖర్, ఎఫ్‌డిఓ రామూర్తి చేతు లమీదుగా మొదటి బహుమతి అందించడం జరిగింది, రెండవ బహుమతి ది జంగిల్ నాటు రల్ వారి చేతులమీదుగా, మూడవ బహుమతి అపోలో టోటాల్ హెల్త్ వారు అందించడం జరిగింది. కార్యక్రమంలో అపోలో ఎస్ఇఓ జావిద్, మన్ననూర్ గ్రామ మాజి సర్పంచ్ నేనవత్ శ్రీరామ్ నాయక్, మేరజ్, అజ్మత్, సాజన్, తిరుపతి రెడ్డి, మక్సుద్ షరిఫ్, వాజిద్ అలి, జఖరియా మరియు నిర్వహకులు ఓం ప్రకాష్ గౌడ్, అనూప్ కుమార్, రవి, కేశవులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాతిక మందికి ఉపాధి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)- జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:**



వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సుమారు ఓ పాతికమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. క్యాంపు కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ పథకాల రూపకల్పన, ఎమ్మెల్యే పర్యటనల షెడ్యూల్, ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల కంప్యూటరీకరణతో పాటు రోజువారి షెడ్యూల్ నివేదించేందుకు ఇలా పాతిక మంది వరకు స్వతహాగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఉపాధి అవకాశాలు కల్పించారు. కారు డ్రైవర్లు, ప్రైవేటు బౌన్సర్లు, ఇంట్లో పని చేసేవారు, కార్యాలయ నిర్వహణ సిబ్బంది, హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారం తెలిపేందుకు నియమించుకున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు కార్మిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా కనిష్టంగా 15వేల నుండి గరిష్టంగా 40 నుంచి 50 వేల వరకు వేతనాలు అందిస్తున్నారు. వనపర్తిని ఇప్పటివరకు పాలించిన హేమాహేమీ రాజకీయ నాయకులు సైతం స్వతహాగా ఇంతలా ఉపాధి కల్పించలేదని అందరికీ తెలిసిందే. ఎన్నికలకు ముందు తనను నమ్ముకున్న వారికి, తనకోసం ఇబ్బందులు పడ్డవారికి, తన గెలుపులో భాగస్వాములైన వారి కుటుంబ పోషణ భారం కాకూడదని ఉపాధి అవకాశాలతో వారి జీవితాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి వెలుగులు నింపుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించి మోదీకి కానుక ఇవ్వాలి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 21:**

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారి గెలుపు కోరుతూ శుక్రవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మరో వైపు 317జీవో కారణంగా ఉపాద్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే బండి సంజయ్ బీజేపీ పార్టీ అండగా ఉండి పోరాటం చేసి జైలు జీవితాన్ని కూడా గడిపి ఉపాధ్యాయ వర్గాలకు మద్దతుగా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్లో 12 లక్షల వరకూ ఇన్ కంటాక్స్ రద్దు చేసి వేతన జీవులకు ఊరట కలిగించారని ఈ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపి మోదీకి కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, జనగామ, మానుకోట జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్,వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు ఎస్ .శివరాజ్ యాదవ్, చీకటి మహేష్, కొలుపుల శంకర్, పల్లె కుమార్, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, భాగాల నవీన్, వివిధ మండలాల పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, నూనె అనిల్, సుధాకర్, శ్రవన్, శివ, సంతోష్, నూకల నవీన్ శ్రీనాథ్, గంధం రాజు, సురేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ







## మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

తొర్రూర్ ఫోకస్ న్యూస్ 21

తొర్రూర్ మండల పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం చర్లపాలెం హాస్టల్ ని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున వార్డెన్ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్ గా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి .హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఉద్యాన విద్యార్థుల సమస్యలకు కృషి

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి


పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

కొండా లక్ష్మణ్ మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఉద్యాన కళాశాల ప్రాంగణంలో నేడు మంత్రులతో కలిసి నూతనంగా నిర్మించబోయే గోదాం శంకుస్థాపన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నివేదిక రూపంలో కళాశాల అధికారులు తమకు సమర్పించాలని ప్రభుత్వం నుంచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సైదయ్య అధ్యాపకులు శంకర స్వామి, శ్రీనివాసులు, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషతో మనోవికాసం

తొర్రూరు ఫోకస్ న్యూస్ 21

మాతృభాషతో మనోవికాసం సాధ్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొలగాని రాములు అన్నారు. అంతర్జాతీయ భాషా దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ యువ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిటెండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పలు పోటీల్లో విజేతలైన వర్షిని, అంజు, అంజలి, గంగాభవాని , సంజన, శైలజ, రఫియా ప్రణవిలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ..... మానవుల మధ్య భావవ్యక్తీకరణకు భాషే ఆధారమని, అమ్మ ఉగ్గు పాలతో నేర్చుకున్న భాషను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే బోధన జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వాల్యా నాయక్, అధ్యాపకులు డాక్టర్ సుజాత, కృష్ణవేణి , రవీంద్రారెడ్డి, శాంత కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

తొర్రూరు ఫోకస్ న్యూస్ 21



విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గా గొల్లపల్లి అమృత వర్షిణి, ఎం ఈ ఓ గా వనమాల అద్రిత్ , పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం ఉమా దేవి అభినందించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వయం పరిపాల దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, ఇబ్రహీం, చంద్రశేఖర్ , రాకేష్ కుమార్, రాణి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాదయాత్ర చేసే శివ స్వాములకు అన్నదానం ఏర్పాటుచేసిన సుంకరి నిర్మల బాలరాజు



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఫిబ్రవరి 21

శివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలానికి పాదయాత్రగా వెళుతున్న వివిధ రాష్ట్రాల నుండి వచ్చే శివ స్వాముల కోసం అచ్చంపేట మున్సిపాలిటీ రెండోవాడు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు స్వాముల అవసరాల నిమిత్తం వారికి స్థానాలు చేయడానికి అదే విధంగా ప్రతిరోజు దాదాపు రెండు నుంచి మూడు వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది అన్నదాన కార్యక్రమం శివరాత్రి పండుగ వరకు ఉంటుందని తెలియజేయడం ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమము చేస్తున్నారని తెలియజేయడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమానికి అచ్చంపేట సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ జి యాదయ్య, ఎక్స్ ఎంపీపీ రామనాథం ముఖ్యఅతిథిగా పాల్గొనడం శివసేవ సమితి బృందం ఇలాంటి అనేక కార్యక్రమాలు చేస్తామని తెలియజేయడం జరిగింది.

# ఉమామహేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు





-పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.

-శివ స్వాములకు అన్నదానం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

శ్రీశైల క్షేత్రానికి ఉత్తర ద్వారా క్షేత్రమైన ఉమామహేశ్వర స్వామిని ఎమ్మెల్యే మేఘారెడ్డి శారదా దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం సతీ సమేతంగా ఆలయ క్షేత్రానికి వెళ్ళగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకాలు చేయించారు. అనంతరం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రతి ఏటా అన్నదానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని ఆయన చెప్పారు. 21 సంవత్సరాలుగా ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 21



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ తో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు పరిక్షలు జరుగుతాయని, జిల్లాలో 9,302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్దులు 4,392, రెండవ సంవత్సరం విద్యార్దులు 4,910 మంది ఉన్నారన్నారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్,ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్.డి.ఓలు కృష్ణవేణి, గణేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి అధికారి జి. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ ఎన్. రవీందర్, పోస్టల్ అధికారి ప్రభాకర్ ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు, సి. సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, పాల్గొన్నారు.

# మాటేడు చెరువు లో వ్యక్తి గల్లంతు

(తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 21)

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన దుదిమెట్ల ఐలయ్య (48) అనే వ్యక్తి చెరువులో స్నానానికి వెళ్లి గల్లంతు అయిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది గల్లంతైన వ్యక్తి కోసం గ్రామస్తులు చెరువులో గాలిస్తున్నరు ,

ఈ యొక్క సమాచారం అందిన వెంటనే తొర్రూరు పోలీస్ అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్యుల పాలాభిషేకం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్య వైశ్యులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడి ఎన్నికల సందర్భంగా జరిగిన వివాదంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సమస్య పరిష్కారానికి ఓ అధికారిని నియమించడంతోపాటు బేగంపేటలోని ఓ రోడ్డుకు ఆర్యవైశ్య పితామహుడు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి రోశయ్య మార్గ్ గా నామకరణం చేసేందుకు నిర్ణయించడం పట్ల ఆయనకు పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం దగ్గర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి రజిని

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:




గిరిజనులు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి. రజిని అన్నారు. శుక్రవారం మండలంలోని చీకర్ చెట్టు తండాలో ఏర్పాటుచేసిన గిరిజన ప్రజలకు చట్టాలపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై న్యాయ సేవా సంస్థ పనితీరు గురించి వివరించారు. బాల్య వివాహాల చట్టం, ఫోక్సో, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం వంటి చట్టాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. హరిజన గిరిజన మహిళలకు, పిల్లలకు, వయోవృద్ధులకు కూడా ఉచిత న్యాయ సేవలు కల్పిస్తామని తెలిపారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత డిప్యూటీ లీగల్ సెల్ కౌన్సిల్ ఉత్తరయ్య సఖి లీగల్సేల్ కౌన్సిల్ కృష్ణయ్య పారా లీగల్ వాలంటీర్ అహ్మద్ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ పంచాయతీ కార్యదర్శి ప్రీతి సుధా తదితరులు పాల్గొన్నారు.